# అప్-టు-డేట్ స్టూడెంట్సు

డి. రామచంద్రరావు

స్కూళ్లో చదువుతూన్న ప్రతి కుర్రాడూ ఒక స్టూడెంటనిపించుకుంటాడు. వాడి కన్నే ళ్ళున్నాసరే! పదే వుండనియ్యండి పాతికే వుండనియ్యండి! ఇంగ్లీషు నేర్చుకోవడం అప్పుడే మొదలెట్టి పేర్లూ, చిన్న చిన్న మాటలూ వాక్యాలూ చదువుతూన్న వాళ్లకి ముందుగా "What is your name," "I am reading fourth class" మొదలైన మాట లబ్బుతాయ్. కొంచెం తెలివున్న కుర్రాళ్లు గొప్పకో, నిజంగా నేర్చుకోవాలనో, వాళ్ళ ప్రయివేటు మేష్టరైనా, తండ్రైనా "నువ్వు యేం చదువుతున్నావనీ వాళ్ళడిగితే నేను యేమని సమాధానంయివ్వాలి?" అని అడిగినప్పుడు "I am reading fourth class" అని చెప్పాలి అని గట్టిగా చెపుతారు. ఈ కుర్రాళ్లకి ఆమాట సరిగ్గా జ్ఞాపకముండి యితరులు వాళ్ళని "What class are you reading" అని అడుగుతే చెబుతారు లేకుంటే లేదు.

ఇంక యే కాలేజీలోనో, యే హైస్కూళ్లోనో చదువుతూన్న కుర్రాళ్ళు అసలు అలాటిలాటి వాళ్లతో మాట్లాడేమాట్లాడరు. వాడు ఫిఫ్త్‌ఫారమే చదవనియ్యండి, ఫష్టుఫారమే చదవనియ్యండి. వాడికళ్ళు నెత్తిమీదుంటాయ్. వాడు చదువుతోన్నది ఫష్టుఫారమైనా యేమిటో బి.ఏ. నాలెడ్జివున్నవాళ్లాగ మాట్లాడతాడు. అసలుసంగతి వాడికి 'ఒ' అంటే 'న' రాదు. "నువ్వు యేం చదువుతున్నావురా అబ్బాయీ" అని యెవరేనా అడిగితే వాడు యిన్‌డైరెక్టుగా 'I am a student of second form' అంటాడు. పెద్దవాళ్ళు తెలుగునడిగినా వీడుమాత్రం ఇంగ్లీషులో ఆన్సరిస్తాడు. ఏదోవాడు చదువుతోన్న ఆరోంత తర్డుఫారం పేసయినా! వాడికింకా గర్వమొస్తుంది. ఎందుచేత చెప్పకోండి! వాడు హైస్కూల్ కోర్సులో పడతాడుకాదూ!!!

ఇలా ఒక్కొక్క క్లాసు ప్యాస్ అయినకొద్దీ వాడికి గర్వమూ, గొప్ప, షోకూ, చెడలవాట్లూ అలవడతాయ్. ఆఖరికి స్కూల్ ఫైనల్లోకి వచ్చేసరికి తయారవుతాడు! అబ్బాయ్!! సుభ్రంగా!!! కళ్లు పూర్తిగా నడినెత్తికెక్కుతాయ్. వెనకాల మెడనంతట్నీ కప్పేసేలాగ 'కాలర్' యెత్తేస్తాడు. ప్రపంచకములో వున్న 'affairs' లో కొంచెం కొంచెం అలవాటవుతాయి. చదువులోమాత్రం సున్న. చెడలవాటుల్లో expert అవుతాడు.

"అయ్యో! నాకు యిరవైయేళ్లున్నాయ్; ఇంకా స్కూల్ ఫైనలే చదువుతున్నానేమిట"నుకోడు. వాడెంతకైనా పెద్దవాడయాడు. వెధవది చిన్నప్పుడు చంటిపిల్లల్నికొట్టి, తిట్టినట్టు వీణ్ణి కొట్టరు, తిట్టరు తలితండ్రులు. ఏమయినా అంటే ఎప్స్కాండ్ అవుతాడేమో అన్నభయం.

ఇంక కుర్రాళ్లు 'ఈ స్కూలెక్కడొచ్చిందిరా! బాబూ! మన ప్రాణానికి' అంటూ చదువుతారు, వాడి వయస్సువేరు, వాడి నాలెడ్జివేరు, వాడు చదువుతోన్న క్లాసువేరూను. సుభ్రంగా యింట్లో చదువుకోడంమానేసి "చదువుకోడానికి నిశ్శబ్దంగావుండాలి, యెక్కడేనా దగ్గర్లో Seperate గా ఓగది చూస్తానం"టూంటాడు. చూడండీ! వీడికిరవైయేళ్లున్నాయంటే తండ్రికి ఏ యేభైయోపడో వస్తుంది. ఇంక రిటైరయిపోతాడు. పోనీ! కొడుకు యీ స్కూల్ ఫైనల్ పాసౌతే యేరైల్వే సర్వీసులోనో పెడదామనుకొంటూంటాడు తండ్రి.

ఇంక స్కూలికివెళ్ళేక క్లాస్‌లో చెప్పింది వినడు. వాడి ప్రక్కనున్నవాణ్ణి విన్నియ్యడు. ఓగది అద్దెకుపుచ్చుకొని దానికేదో ఓపేరెడతాడు. లాడ్జికి అందరు ఫ్రెండ్సు దయచేస్తూంటారు. అసలు యేదో

ఆడుకోవాలి అన్నప్పుడు కనిపిస్తూంటుంది. ప్లేయింగు కార్డ్సు వాడిదగ్గర లేకపోయినా వాడిదగ్గరకొచ్చే వాళ్ళల్లో యెవరిదొగ్గరో ఒకరిదగ్గర వుంటుంది. కాలేజీ 11 గంటలికి కనుక వాడు సుఖంగా ఎనిమిదన్నరా, తొమ్మిదిగంటల్కి లేస్తాడు. వాడు లాడ్జిలో పడుకుంటాడు గనుక వాణ్ణి లేపేవాళ్ళెవరూ వుండరు. అప్పుడు తొమ్మిదింటికి అరుగుమీదకూచుని దంతధావనం మొదలుపెడతాడు. వస్తోన్న వాళ్ళతోటీ, పోతోన్న వాళ్ళతోటీ మాట్లాడుతూ ఓ అరగంట కడుగుతాడు. ఎలాగైతేనేం నీళ్ళు పోసుకునేసరికి 10 అవుతుంది. అప్పుడు పాపం తన ఫ్లాస్కులోపోసిన కాఫీని సేవించుతాడు. క్రాప్ ఓ పావుగంట దువ్వుతాడు. అద్దం ఓ వెయ్యిసార్లు చూస్తాడు. స్కూల్ ఫైనల్ స్టూడెంటు కాదండీ మరీ!! అదిమాత్రం మీరు మరిచిపోగూడదు!!! ఇంక మామూలు కిళ్ళీలూ, సిగరెట్లు, బీడీలసంగతి చెప్పనక్కర్లేదు! మీరే గ్రహించుకోగలరు!! ఎలాగైతేనేం మళ్ళీ 10½ కి లాడ్జికొస్తాడు. స్కూలికి వెళ్ళిపోతామని చెప్పి తిన్నగా అందరూ యీ లాడ్జికొస్తారు. అక్కడే పడివుంటుంది నిన్నటిచాప. రాగానే మొదలెడతారు పేకాట. నలుగురు నోళ్లల్లోనూ వెలుగుతోనే వుంటాయి కాగడాలు. ఏదో భయభక్తులున్న వాడెవడేనా టైముచూసి "అబ్బ! పన్నెండయిందిరా! పదండిపోదాం స్కూలికి!!!" అంటాడు. "ఉండ్రా! వెధవది ఫస్టుపీరియడు ఆల్జీబ్రాయేకదరా! సెకండు పీరియడు ఇంగ్లీషుప్రోజూను. వెళ్ళొచ్చులే! థర్డుపీరియడ్డుకి పోదాం!!!" అంటాడింకొకడు. మొత్తం పన్నెండున్నరకి కష్టంమీద ఆట Stop చేసి యేవో పుస్తకాలు పట్టుకొని బయల్దేరతారు ప్రభువులు! క్లాసులో "ఏంరా! రాలేదింత సేపటివరకూ?" అని అడుగుతే "అబ్బా! నాకు హెడ్డేక్ దంచేస్తోందిరా!" అని వొకడు, "నాకు వెధవది ఫీవరిష్‌గా వుందిరా!" అని యింకొకడూ కోసేస్తారు.

ఇలాగ ప్రతిరోజూ Break లేకుండా Playing cards ఆడుతూ, స్కూలికి రెగ్యులర్గా యెట్టెండవక క్లాసులో చెప్పింది వినక, Examinations దగ్గరకొచ్చేసరికి చచ్చేలాగ, మొహం వేలేసుకొని, పౌడెంపిల్చి, అర్ధరాత్రివేళ టీ పెట్టుకుతాగి ఒంటిగంట, రెండుగంటలవరకూ చదవుతారు. "నాకు Mathematics లోనూ, యింగ్లీషులోనూ డౌట్రా" అని ఒకడు, నాకు Mathematics లోనూ Group లోనూ డౌట్రా" అని యింకొకడు. "నాకూ అవేరా డౌటు! ఇంగ్లీషు అంత ఫరవాలేదు యేదో పాస్ మార్కు కిట్టించచ్చు" అంటాడింకొకడు. పరీక్షలు రెండురోజులున్నాయన్నా స్వర్గానికెళ్ళినా సవతిపోరన్నట్టు వీళ్ళందరూ ఒక్కచోటే చదువుతారు. రాత్రి రెండువరకూ చదవడం, పడుకొని పొద్దున్న పదికో పదకొండుకో లేవడం. వళ్ళు తగులడిపోదూ! ఇలాగైతే!! పరీక్షరోజుకి శవాల్లా తయారవుతారు. ఏదో యెలాగోలాగ ప్రాణాలూ చేత్తోపట్టుకొని రాసేసారనుకోండి పరీక్ష పేపర్లు.


## సుధా చంద్రిక

అన్ని శగలను ఒక్కరోజులో పోగొట్టును. శగ, మూత్రనాళమందలి మంట, చురుకు తగ్గించును. గనేరియా క్రిములను ఎంతకాలము నుండియున్నను సంహరించి వ్యాధిని మొదలంట నివారించును.

## చంద్ర

స్త్రీల ఋతుశూల, ఋతుబద్ధము, ఎరుపు, తెలుపు కుసుమలు, రజోదోషములను పోగొట్టి, ఆరోగ్యజీవనము నిచ్చును.

చంద్ర :—గర్భాశయరోగ నివారిణి.

అన్నిచోట్ల దొరకును.

## క్షీరసముద్రం ఫార్మసీ,

రాజమండ్రి.

పరీక్షలైన యిరవైరోజులకో నెల్లాళ్ళకో Results పడినప్పుడు చూసుకోవడం, ప్రతివాడూ మొహం వేలేయడం. ఎంచేత ? పోయిందిపరీక్ష. కొన్నాళ్లు పోయేక ఒకర్నొకరు "నీకు దేంలో పోయిందిరా! అంటే నీకు దేంలో పోయిందిరా" అనుకున్నప్పుడు వాడికి చాలావాటిలో పోయినప్పటికీ "నాకు ఇంగ్లీషులో పోయిందిరా" అంటాడు. ఇంగ్లీషుపేపరెవడు దిద్దేడ్రా అనుకున్నప్పుడు "దోసకాయ మేష్టర్రా!" అంటాడొకడు. "అందుకే నాదిపోయింది. వెధవ నేనంటే వాడికికిట్టదురా! అంటాడింకొకడు." తప్పురా! ఆయనకిమాత్రం బుద్ధి లేదనుకుంటున్నావా! ఆయనంటే తమాషా అనుకున్నావా! బి. ఏ. బి. ఇడి. అంటాడింకో ప్రభువు చాలా బుద్ధివున్నవాళ్ళాగ.

మొత్తంమీద పోయింది పరీక్ష దేనివల్ల పోతేనేం. తల్లిదండ్రులు లొక్కుమారేడ్చి వూరుకుంటారు. ఏం చేస్తారూ? ఉరెట్టుకుంటారా?

వీడిపరీక్ష పోవడంచేత "వెధవ! నాపేపరు దిద్దినవాడు" అంటూంటాడు బీడీకాలుస్తూ. చిన్నప్పుడు చాలాకష్టపడి ఆమేష్టారూచదివేడు. ఎలాగయితేనేం ఆఖరికి బి. ఏ. బి. ఇడి మిగిలింది. వీడికదీలేదు వుత్త బీడీయే!!!

ఆయేటితో యిన్నాళ్లూ నడినెత్తిమీదవున్న కళ్లు చంగుమని యథాస్తానానికి వచ్చేస్తాయ్. కాలర్ మెడ మీదనుంచి క్రిందకిదిగిపోతుంది!! వీడితో చదువుకొని జాగ్రత్తమసలిన వీడిఫ్రెండు చక్కగా పాసై ఇంటర్మీడియట్ చదువుతూ కాలేజీ మేడెక్కుతాడు!!!

పరీక్షపోయినా, మనబ్బాయికి పొద్దునో రెండు గ్లాసుల 'కాఫీ', మధ్యాహ్నం ఓ రెండుగ్లాసుల 'టీ' కడుపులోపడాలి! తల్చుకోనేసరికి నోట్లోకి సిగరెట్టు రావాలి!!! అలావస్తేనే!!! లేకపోతే మెషీన్ వర్కు చెయ్యదు!!!!

కథాంజలి

## బహుమానాలు

ఈనెలలో చక్కనికథ రచించినవారు శ్రీ డి. సుబ్బారావు, ఐదవఫారము బి. ఎమ్. హెచ్. ఎస్. స్కూలు, విజయనగరం వారికి రూ. 3-0-0 బహుమానం.

తమాషాల శీర్షికకు పంపిన మంచి తమాషా వ్రాసిన శ్రీ టి. శేషయ్య, టర్నర్ ఆంధ్రా ఇంజనీరింగ్ కంపెనీ, బెజవాడ. వీరికి ఒక రూపాయి బహుమానం యిచ్చినాము.

సం॥ క॥

ఈశ్వర్స్
రత్నపురుష లేహ్యం
శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.
గనోక్యోల్
అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లొంబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.
కుముద
స్త్రీల తెల్ల, ఎఱ్ఱకుసుమలు, అకాలబహిష్టు, ఋతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. ఋతురక్తమును జారీచేయును, గర్భపాతమును కాకుండచేయును.
అని గొప్ప మందులషాపులయందును దొరకును
ఈశ్వర ఫార్మసీ,
మద్రాసు.